

# నవభూమి హైదరాబాద్

28 అక్టోబర్,2024 సోమవారం|పేజీలు:9

www.epaper.navabhoomi.in



## కేటీఆర్ బామ్మర్ది విల్లా

# పార్టీల ఖిల్లా

## ఆబ్కారీ సోదాలు

- పోలీసులను అడ్డుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు ..
- రాయదుర్గం ఓరియన్ గేటెడ్ కమ్యూనిటీ వద్ద ఉద్రిక్తత
- అత్యంత ఖరీదైన విదేశీ మద్యం బాటిళ్లు స్వాధీనం
- ఎమ్మెల్యేలు కెపి వివేక్, మాగంటి గోపీనాథ్, కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టు





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 27:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల జన్వాడ ఫామ్ హౌస్ లో జరిగిన రేవ్ పార్టీ బాగోతం తీవ్ర కలకలం రేపింది. జన్వాడలోని రిజర్వ్ కాలనీలో కేటీఆర్ బామ్మర్ది పాకాల రాజేంద్రప్రసాద్ అలియాస్ రాజ్ పాకాల ఫాంహౌస్ లో శనివారం అర్ధరాత్రి జరిపిన ఎక్సైజ్ పోలీసుల దాడులకు కొనసాగింపుగా రాయదుర్గం పోలీస్ స్టేషన్ సమీపంలోని ఓరియన్ గేటెడ్ కమ్యూనిటీలోని విల్లాలలో ఎక్సైజ్ పోలీసులు ఆదివారం సాయంత్రం సోదాలు చేశారు. కేటీఆర్ బామ్మర్దులు రాజ్ పాకాల విల్లా నెంబర్ 40, శైలేంద్ర పాకాల విల్లా నెంబర్ 5 లలో ఎక్సైజ్ జాయింట్ కమీషనర్ ఖురేషీ ఆధ్వర్యంలో ఎన్ఫోర్సుమెంట్ పోలీసులు సోదాలు జరిపారు. కేటీఆర్ కు చెందినదిగా పేర్కొంటున్న విల్లా నెంబర్ 4లో సోదాలు జరపకుండా అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నాయకులను ఇక్కడికి పంపించారని తెలిసింది. సోదాలు చేయాలని సమాచారం ఇచ్చినప్పటికి వస్తానని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో సాయంత్రం వరకు ఎదురుచూసిన పోలీసులు తాళం పగులగొట్టి అడ్వకేట్ సమక్షంలో ఇంట్లో సోదాలు జరిపారు. కాగా ఎక్సైజ్ పోలీసులు సోదాలు జరపకుండా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున చేరుకుని అడ్డుకున్నారు. పోలీస్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేయడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కేటీఆర్ ఆదేశాల మేరకే ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పోలీసులను అడ్డుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అత్యంత ఖరీదైన విదేశీ మద్యం బాటిళ్లు, ఖాళీ బాటిళ్లను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల ఇంట్లో అర్ధరాత్రి వరకు సోదాలు కొనసాగాయి. పాకాల రాజేంద్రప్రసాద్ బంధువుల ఇళ్లల్లో సోదాలు కొనసాగుతున్నాయని ఎక్సైజ్ డిసిపి దశరథ్ వెల్లడించారు. రాజ్ పాకాల పరారీలో ఉన్నాడని పోలీసులు ప్రకటించారు.

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టు:**

**- పోలీసుల వైఫల్యంతో ట్రాఫిక్ జామ్**

రాయదుర్గంలోని ఓరియన్ గేటెడ్ కమ్యూనిటీలోని కేటీఆర్ బామ్మర్దుల విల్లాలలో సోదాలు చేయడానికి వెళ్లిన పోలీసులను అడ్డుకున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యేలు కల్వకుంట్ల సంజయ్, కెపి వివేకానంద గౌడ్, మాగంటి గోపీనాథ్, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ లను పోలీసులు అరెస్టు చేసి రాయదుర్గం పోలీస్ స్టేషనుకు తరలించారు. పోలీస్ గో బ్యాక్, పోలీస్ డౌన్ డౌన్ అంటూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష్యపూరితంగా వ్యవహరిస్తుందని, సమస్యలను పక్కదారి పట్టించేందుకే తప్పుడు కేసులు పెడుతుందని బీఆర్ఎస్ పార్టీ లీగల్ అడ్వైజర్ సోమ భరత్ ఆరోపించారు. కాగా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంతో బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో చేరుకోవడంతో ప్రధాన రహదారిపై ట్రాఫిక్ జామ్ అయ్యింది. కేటీఆర్ అనుచరులు, గులాబీ శ్రేణులను అడ్డుకోవడంలో పోలీసులు విఫలం కావడంతో ఓరియన్ గేటెడ్ కమ్యూనిటీ నివాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.





## దీపావళి కానుకగా పేదలకు

# ఇందిరమ్మ ఇండ్లు

- యడవెల్లి అభివృద్ధికి రూ. 13 కోట్లు కేటాయింపు
- ప్రతి నిమిషం విలువైంది ఉరుకుల పరుగులతో అభివృద్ధి చేసుకుందాం
- పది సంవత్సరాలు మధిర అభివృద్ధికి నిధులు ఇవ్వని గత బిఆర్ఎస్ సర్కార్





**హైదరాబాద్, అక్టోబర్ 27, నవభూమి ప్రతినిధి-** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దీపావళి కానుకగా పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు సాయం అందించబోతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఆదివారం రాత్రి ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో 8 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ యడవల్లి లో కొలువై ఉన్న మనందరి ఆరాధ్య దైవమైన యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో మనందరికీ శుభం జరగాలని ప్రతి కార్యక్రమాన్ని ఇక్కడి నుంచే తాను ప్రారంభిస్తానని చెప్పారు. నియోజకవర్గంలో చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర, ఎన్నికల ప్రచారం ఈ దైవ సన్నిధి నుంచే ప్రారంభించడం దేవుడు ఆశీస్సులు, మీ అందరి దీవెనలతో విజయం సాధించానని వివరించారు. యడవెల్లి గ్రామ అభివృద్ధికి ఇప్పటికి 13 కోట్ల రూపాయలు కేటాయించినట్లు వివరించారు. యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అభివృద్ధి కోసం రూ. 4.74 కోట్లు, యడవెల్లి గ్రామం నుంచి మాదాపూర్ కట్టలూరు గ్రామానికి 8 కోట్ల రూపాయలతో బిటి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం వల్ల అనుకున్నంత అభివృద్ధి చేయలేకపోయమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మధిర నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తీసుకు వస్తున్నట్లు చెప్పారు.

మధిర శాసనసభ్యుడిగా గెలిపించడం వల్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్న నేను ప్రభుత్వంలో కీలకంగా ఉండటంవల్ల నిధులు తీసుకురాగలుగుతున్నానని వివరించారు. ఈ ఐదు సంవత్సరాలు ఒక నిమిషం కూడా వృధా చేయకుండా గురుకుల పరుగులతో రాష్ట్రాన్ని, మన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. ఒక నిమిషం వృధా చేసిన అభివృద్ధిలో వెనుకబడి పోతామన్న విషయాన్ని గ్రహించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## మల్లారెడ్డి మనవరాలి వివాహానికి హాజరైన సీఎం

3

రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మనవరాలు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి-మమత దంపతుల కుమార్తె అనుశ్రేయకు దేశాయి మదన్‌మోహన్‌రెడ్డి-శ్రీదేవి దంపతుల కుమారుడు లిఖిత్ ద్వారకా ఆదిత్యతో ఆదివారం శంషాబాద్‌లోని జీఎమ్మార్ ఎరీనాలో వివాహం జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, భారాస నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఎంపీ వద్దిరాజు స్వగ్రామం ఇనుగుర్తిలో ప్రత్యేక పూజలు





**హైదరాబాద్, అక్టోబర్ 27, నవభూమి ప్రతినిధి-** లిరాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన స్వగ్రామం ఇనుగుర్తిలో కుటుంబ సభ్యులతో కలిసి ఉప్పలమ్మ,మైసమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు, ఎంపీ రవిచంద్ర మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలోని వ్యవసాయ క్షేత్రంలో కొలువైన ఉప్పలమ్మ, మైసమ్మలకు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం పసుపు, కుంకుమలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి పూజలు జరిపారు, ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మీ,ఆయన అన్నలు- వదినెలు వద్దిరాజు కిషన్-శశిరేఖ,వద్దిరాజు దేవేందర్-ఇందిర,తమ్ముళ్లు వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి, వద్దిరాజు మోహన్ -వాసవి,వద్దిరాజు వెంకటేశ్వర్లు-పద్మ,సోదరి-బావ లక్ష్మీ-శీలం సత్యనారాయణ,బామ్మర్ది గూడ రాజేష్ తదితరులు అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు చేశారు, అలాగే,వద్దిరాజు శ్రీనివాస్,వద్దిరాజు నిఖిల్ చంద్ర-అనీల, వద్దిరాజు నాగరాజు,వద్దిరాజు ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్, విజయ్, మరికల్ పోత సుధీర్ కుమార్, వద్దిరాజు సహస్రిక తదితరులు ఉప్పలమ్మ, మైసమ్మలను దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టారు, ఈ సందర్భంగా వద్దిరాజు వంశస్తులు తమ బంధుమిత్రులు,గ్రామస్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు

## గార్వి ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 27:(నవభూమి ప్రతినిధి,)** నియోజకవర్గం, చింతల్ 128 డివిజన్ పరిధి వివేకానంద నగర్ లో ఉర్స్ - ఈ - షరీఫ్ సందర్భంగా నిర్వహించిన గార్వి షరీఫ్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని, ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరేష్, అలీ, అసిఫ్, మహబూబ్, చాంద్ పాషా, బాదే మస్తాన్, ఖదీర్, విట్టల్, బిల్లా వెంకట్, మహమ్మద్ అలీ, షేక్ ముస్స, బ్రహ్మం, జహంగీర్ పాల్గొన్నారు.





# సదర్ సమ్మేళనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 27, నవభూమి ప్రతినిధి-** హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సోదరుల పాత్ర కాదనలేనిది నగరంలో సదర్ ఉత్సవాలు నిర్వహించడం రాష్ట్రానికి గర్వకారణం. సదర్ సమ్మేళనం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని నేను ఆనాడే చెప్పా. ఇక నుంచి ప్రతీ ఏటా సదర్ సమ్మేళనం అధికారికంగా నిర్వహించాలని.. ఈ వేదిక నుంచి అధికారులకు ఆదేశాలు ఇస్తున్నా. సదర్ అంటే యాదవుల ఖదర్. సదర్ సమ్మేళనాన్ని ప్రతీ గ్రామానికితీసుకెళ్లాలి. యాదవులు రాకీయంగా ఎదగాలని అనిల్ కుమార్ యాదవ్ ను రాజ్యసభకు పంపించాం. రాబోయే రోజుల్లో రాజకీయాల్లో యాదవ సోదరులకు సముచిత స్థానం కల్పిస్తాం. హైదరాబాద్ నగరంలో యాదవ సోదరులు పశు సంపదను పెంచి పోషించారు. ఆనాడు మూసీ పరివాహక ప్రాంతాల్లో యాదవ సోదరులు పశు గ్రాసాన్ని పెంచుకునేవారు. మురికి కూపంగా మారిన మూసీకి పునరుజ్జీవం కల్పిద్దాం.. ఈ నగరం అభివృద్ధి చేయడానికి యాదవ సోదరులు అండగా నిలబడండి.. ఏ శక్తులు అడ్డొచ్చినా నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి



చేసే బాధ్యత కాంగ్రెస్ ది మూసీ పరివాహక ప్రాంతవాసుల జీవన ప్రమాణాలను మెరుగు పరచబోతున్నాం. యాదవ సోదరులు అవాకాశాలను అందిపుచ్చుకోవాలి. ఆనాడు ముషీరాబాద్ లో అంజన్ అన్నను గెలిపించి ఉంటే.. మీవైపు నుంచి మంత్రిగా నిలబడేవారు. అంజన్ అన్న ఓడినా యాదవ సోదరులకు ప్రాధాన్యత ఉండాలని అనిల్ కు రాజ్యసభ ఇచ్చాం.. శ్రీకృష్ణుడు కూడా ధర్మం వైపు నిలబడ్డాడు. అందుకే కురుక్షేత్రంలో అధర్మం ఓడింది.. ధర్మం గెలిచింది.. యాదవ సోదరులారా ధర్మం వైపు నిలబడండి.. అధర్మాన్ని ఒడిద్దాం.

## డిఏ ప్రకటించినందుకు ఉప ముఖ్యమంత్రి

# భట్టి విక్రమార్కకు ఉద్యోగుల కృతజ్ఞతలు

■ **ఖమ్మంలో ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసి కృత్ఞతలు తెలిపిన ఉద్యోగ, జెఏసి నేతలు**



**హైదరాబాద్, అక్టోబర్ 27 నవ భూమి ప్రతినిధి-** క్లిష్టసమయంలో సైతం ఉద్యోగులపై మమకారంతో డి ఏ ప్రకటించినందుకు గాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కు ఉద్యోగ సంఘాల నేతలు కృత్ఞతలు తెలిపారు. ఆదివారం ఖమ్మం పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో ఉద్యోగ సంఘాల నేతలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి సత్కరించారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా ఉద్యోగుల గురించి ఆలోచించిన ప్రభుత్వం నిజంగా ఉద్యోగ పక్షపాతీ అని అన్నారు. ఆర్థిక మంత్రిగా ఉద్యోగుల బాగోగులు అలోచించి డి ఏ ప్రకటించడం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నది సాహసోపేపేత నిర్ణయమని నేతలు పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్ర జె ఏ సి అధ్యక్షులు మారం జగదీశ్వర్ సైతం హర్షం వ్యక్తం చేశారాన్నారు. అలాగే నవంబర్ 3వ తేదీన ఖమ్మం లో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం,



వనసమారాధన కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర జేఏసీ చేసి వైస్ చైర్మన్ దేవరకొండ సైదులు, టి జీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, %చీ+ాం% నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, గంగవరపు బాలకృష్ణ, కొమరగిరి దుర్గాప్రసాద్, తాల్లూరి శ్రీకాంత్, ఎర్రా రమేష్, ఆంజనేయులు, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, రుక్మారావు, శంకర్, అస్లాం, మట్టా శ్రీను, పాల్గొన్నారు

**ఉద్యోగులంతా మా కుటుంబసభ్యులే**

రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఉద్యోగి యోగక్షేమాలు చూడటం మా ప్రభుత్వ భాద్యత అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులందరూ మా కుటుంబ సభ్యులని అన్నారు. కేవలం డి ఏ లే కాకుండా ప్రతీ సమస్యను పరిష్కరిస్తామన్నారు.

## తెలంగాణ కబడ్డీ అసోసియేషన్

# అధ్యక్షుడిగా కాసాని వీరేష్ ముదిరాజ్



**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 27: (నవభూమి ప్రతినిధి)** తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా కాసాని వీరేష్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ లో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాలకు సంబంధించిన సభ్యులు పాల్గొన్న సందర్భంగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి



జగన్మోహన్ ఆధ్వర్యంలో ఇండియన్ ఒలింపిక్ సంఘం ఎకెఎఫ్ఐ సభ్యులు అబ్జర్వర్ లుగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా కాసాని వీరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గ మహేందర్ రెడ్డి,కోశాధికారి రవి ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నుకోబడిన కాసాని వీరేశ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ క్రీడ అయినటువంటి కబడ్డీకి తను సేవ చేసే అదృష్టాన్ని కల్పించినందుకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ ఈటల







**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి గారి కుమార్తె అను శ్రేయా, ఆదిత్య ల వివాహం ఆదివారం శంషాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ , రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్, తుమ్మల నాగేశ్వరరావు , మాజీ మంత్రులు మల్లా రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి , తలసాని శ్రీనివాస్ యాదవ్ ,జగదీశ్వర్ రెడ్డి , ప్రశాంత్ రెడ్డి తోపాటు వివిధ పార్టీల ఎమ్మెల్యేలు నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి యోగా పోటీలకు తెలంగాణ నుంచి ఎంపికైన పూజిత, హేమ దివ్యలను అభినందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 27:(నవభూమి ప్రతినిధి)** యోగా పోటీలకు తెలంగాణ నుంచి %బాణ% యోగ శాలలో శిక్షణ పొందిన పూజిత, హేమ దివ్య లు ఇటీవల ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ను కలసి, ఆశీర్వాదాలను తీసుకున్నారు. చిన్నారులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే జాతీయ స్థాయి ఫోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో యోగా గురు శ్రీ కే. మల్లేష్ , యోగా ఇన్‌స్ట్రక్టర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.



## నాగార్జున కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక





**కాప్రా, అక్టోబర్ 27,(నవభూమి న్యూస్):** నాగార్జున కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నామాల కృష్ణ,కార్యదర్శిగా యావపురం రవిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నాగార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో నాగార్జున కాలనీ అసోసియేషన్ ఎన్నికల కన్వీనర్ గా వ్యవహరించిన ఉప్పల లక్ష్మీకాంతయ్య, ఎలక్షన్ ఆఫీసర్ ఎమ్ఎస్ చారి లు ఈ మేరకు ప్రకటన చేశారు. అధ్యక్షులుగా నామాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా యావపురం రవి, కోశాధికారిగా బి. శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం కరుణాకర్ రెడ్డి, బి గోపాల్ యాదవ్, ఎం మహేందర్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా ఎం శ్రీశైలం, సయ్యద్ సాదిక్, నాగరాజుగౌడ్, కార్యనిర్వహణ కార్యదర్శులుగా సాయి వివేక్, వెంకటేష్ గౌడ్, జాంగిర్ పాష లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. అందరం సమిష్టిగా కలిసి మెలసి పనిచేసి నాగార్జున నగర్ కాలనీ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కాలనీలో మంచి ఆహ్లాదకరమైన వాతావరణం తీసుకువస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. తమకు బాధ్యతలు అప్పజెప్పిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి యాదవ్, నరసింగరావు, చిత్తయ్య, వెంకటేష్ ముదిరాజ్, బాల్ నరసింహ, వెంకన్న, విజయభాస్కర్, విష్ణు సాయి ప్రసాద్, సాయి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక బిపి, షుగర్ మెడికల్ క్యాంపును ప్రారంభించిన కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి






**కాప్రా, అక్టోబర్ 27,(నవభూమి న్యూస్):** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 102 నెలవ బీపీ, షుగర్ మెడికల్ క్యాంప్ ను స్థానిక చక్రిపురం క్రాస్ రోడ్డులోని శ్రీ చక్రి విద్య నీకేతన్ హైస్కూల్లో నాగారం 15వ వర్డ్ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక కాప్రా, కీసర, మల్కాజ్ గిరి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బిపి, షుగర్ 102 నెల మెడికల్ క్యాంపును విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు శుభాకాంక్షలు తెలియజేసారు విజ్ఞాన వేదిక బిపి షుగర్ బాధితులకు మెడికల్ క్యాంప్ నిర్వహించడం కరోన కష్ట సమయంలో కూడా మెడికల్ క్యాంప్ ను నిర్వహించడం అభినందనీయం అన్నారు. మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న జన విజ్ఞాన వేదిక కు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. జనవిజ్ఞానవేదిక రాష్ట్ర ఉపఅధ్యక్షులు ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ.. మెడికల్ క్యాంపు తో విజయవంతంగా నిర్వహిస్తున్న జన విజ్ఞాన వేదిక మండల కమిటీల నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషి ఫలితం, ప్రతి ఒక్కరికి జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఈ క్యాంప్ కు వచ్చిన 175 మంది పేషెంట్స్ కి డాక్టర్లు పరీక్షలు చేసి వారికి కావలసిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దసరత్, డాక్టర్ విద్యాసాగర్, శ్రీలేఖ, ప్రభురాజు, జనవిజ్ఞాన వేదిక కాప్రా, కీసర, మల్కాజ్ గిరి మండల అధ్యక్షులు పటేల్ నర్సింహులు, నరసింహారావు, ప్రధాన కార్యదర్శులు

వెంకట రమణ, ఎం.ఎల్.చౌదరి, శివప్రసాద్ నాయకులు శేషు, సోమయ్యచారి, రవి, రమణరెడ్డి, నాగేశ్వరరావు, కరుణాకర్ రెడ్డి, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు కేవలం ఒక్క విడత కరవు భత్యం

**హైదరాబాద్, అక్టోబర్ 27, నవభూమి ప్రతినిధి–** ఉద్యోగులకు కేవలం ఒక్క విడుత కరువు భత్యం విడుదల చేస్తామని చెప్పి దీపావళి కానుకగా చిత్రీకరించడం హాస్యాస్పదం, రెండు జాక్ ల తో చర్చించిన ముఖ్యమంత్రి కనీసం 3 డి ఎ లు చెల్లిస్తారని ఉద్యోగులు భావించారు కానీ మంత్రివర్గం కేవలం ఒక్కటి విడుదల చేయడం ఉద్యోగులను అవమానించడమే, గత ప్రభుత్వం ఆమోదించి అనుమతికోసం ఎన్నికల కమిషన్ కు పంపించిన జూలై 22 నుండి రావలిసిన డి ఏ ను విడుదల చేసి ఉద్యోగులు సంతృప్తి చెందాలని మంత్రులు చెప్పడం ఉద్యోగులపట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధి ఏమిటో తెలిసిపోయిందిఎన్నికల మేనిఫెస్టో లో పెండింగ్ లో ఉన్న డి ఎ లు తక్షణం చెల్లిస్తామని చెప్పి పదినెలల తర్వాత ఒక్కటి విడుదల చేయడం మిగిత 4 ఎప్పుడు చెల్లిస్తారో తెలిసిపోయింది, 6 నెలల లోపు పీఆర్సీ అమలు చేస్తామని చెప్పి ఆరు నెలలు పీఆర్సీ గడువు పొడగించారు కనుచూపు మేరలో పీఆర్సీ జాడ లేదు, హెల్త్ కార్డ్స్, 317, సీపీఎస్, లాంటి సమస్యల పై సబ్ కమిటీ వేసి చేతులు దులుపుకున్నారు, ఇప్పటికే 20 సబ్ కమిటీలు వివిధ సమస్యల పై ఏర్పాటు చేశారు కానీ ఒక్క సమస్యకు సంపూర్ణ పరిష్కారం లభించలేదుమార్చ్ 24 నుండి దాదాపు 6 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు వారికి రావలిసిన గ్రాట్యుటీ, ఎన్కాషమెంట్, ఇన్సూరెన్స్, జీపీఎఫ్ లాంటివి చెల్లించకుండా వేధిస్తున్నారు, పదవీవిరమణ తర్వాత ఉండే ఆర్థిక బాధల నుండి విముక్తి కలుగుతుందని ఆశించిన వేతన జీవులకు నిరాశ ఎదురై ఎప్పుడిస్తారో చెప్పకపోవడం వలన మానసిక క్షోభ కు గురవుతున్నారు,ఫీల్డ్ అసిస్టెంట్, ఆశా, అంగన్వాడీ,ఐకేపీ, కాంట్రాక్ట్, ఉద్యోగుల వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత ఇస్తామని ఎన్నికలలో వోట్ల కోసం కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఏమైందో ప్రభుత్వం స్పష్టం చేయాలి, 317 జీవో పై అసెంబ్లీ లో చర్చించి పరిష్కారం చేస్తామని చెప్పి స్థానికత తో ముడిపడిన సమస్య అని దాటవేసే ప్రయత్నం చేస్తున్నది,సమస్యలు ఉంటే ధర్నాలు నిరసనలు తెలపడం ప్రజాస్వామిక హక్కు అని ఇటీవల జాక్ తో చర్చల సందర్భంగా చెప్పిన ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ ఉద్యోగులు పనిభారం తగ్గింపు, అవసరమైన సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని అడిగినందుకు జాక్ తో చర్చలు జరుగుతున్న సమయం లోనే 166 ఉద్యోగులను సస్పెండ్ చేయడం నోటితో పొగిడి నొసటి తో వెక్కిరించిన విధంగా ప్రభుత్వము వ్యవహరించడం మార్పు కు సంకేతం, స్పెషల్ పోలీస్ ఉద్యోగుల కుటుంబాలు తమ బాధను ప్రభుత్వ దృష్టికి తెచ్చినందుకు 39 మంది ని సస్పెండ్ చేయడం ఉద్యోగుల పట్ల ఉన్న ప్రేమ కనబడుతుంది ఇప్పటికైనా ప్రభుత్వం మేనిఫెస్టో లో చెప్పిన విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం, సస్పెండ్ అయిన ఉద్యోగులను తిరిగి విధులలో తీసుకోవాలి, ఆదాయం పెరిగింది అని ప్రభుత్వం ఒక వైపు చెబుతూనే మరోవైపు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని, ఉద్యోగులు అర్థం చేసుకోవాలని ఉపదేశించడం ఉద్యోగులను మోసం చేయడమే%ా%..దేవిప్రసాద్, ఉద్యోగసంఘాల జాక్ మాజీ చైర్మన్

## ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



**హైదరాబాద్, అక్టోబర్ 27, నవభూమి ప్రతినిధి-** లిరాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు లిఖిత్ ద్వారకా ఆదిత్య-అనుశ్రేయలకు పుష్పగుచ్ఛమిచ్చి అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశారు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మనుమరాలు, మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి-మమతల కూతురు అనుశ్రేయ పెళ్లి దేశాయి మదన్ మోహన్ రెడ్డి-శ్రీదేవీల కుమారుడు లిఖిత్ ద్వారకా ఆదిత్యతో శంషాబాద్ జీఎంఆర్ అరేనా కన్వెన్షన్ హాలులో ఆదివారం ఉదయం ఘనంగా జరిగింది, ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్ తో కలిసి వెళ్లి అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు,వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

## బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామానికి చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**హైదరాబాద్, అక్టోబర్ 27, నవభూమి ప్రతినిధి-** బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామానికి చేరుకున్న గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తూటికుంట్ల గ్రామంలో గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి ఘనంగా స్వాగతం పలికిన బోనకల్ మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు. తూటి కుంట్ల నుంచి గోవిందాపురం గ్రామానికి రూ.3 కోట్ల 95 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చేరుకున్న గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, అక్టోబర్ 27, నవభూమి ప్రతినిధి-** బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చేరుకున్న గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్రాహ్మణపల్లి గ్రామంలో గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి ఘనంగా స్వాగతం పలికిన బోనకల్ మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు. బ్రాహ్మణపల్లి నుంచి రాపల్లి గ్రామానికి రూ.2 కోట్ల 45 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గ్రామానికి చేరుకున్న గౌరవ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





### ఖమ్మం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో

# ఇందిర మహిళా శక్తి క్యాంటీన్

- ఖమ్మం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్, బస్సు షెల్టర్, కలెక్టరేట్ సిబ్బంది భోజనశాల, లేడీస్ లాంజ్ , స్త్రీ టీ క్యాంటీన్‌లను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు







**హైదరాబాద్, అక్టోబర్ 27, నవభూమి ప్రతినిధి-** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పీచ్ పాయింట్స్ మహిళాభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలువనుంది ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళలను వ్యాపారవేత్తలు గా తీర్చిదిద్దుతాం ఈ ఏడాది మహిళలకు వడ్డీ లేని రుణాలు25 వేల కోట్ల రూపాయలు పంపిణీ చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నది వచ్చే ఐదు సంవత్సరాల్లో మహిళలకు లక్ష కోట్ల రూపాయల రుణాలు వడ్డీ లేకుండా ఇస్తాం మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వడంతో పాటు వారు వ్యాపారాల్లో రాణించడానికి కావలసిన సంపూర్ణ సహకారం, ప్రోత్సాహకం ప్రభుత్వం అందిస్తుంది ఆర్టీసీలో డ్వాక్రా సంఘాల మహిళలను భాగస్వామ్యం చేయడానికి ఆలోచన చేస్తున్నాం మరికొద్ది రోజుల్లో బస్సు యజమానులు గా మారనున్న స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులు మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు ఇచ్చి ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేయించి ఆ బస్సులను ఆర్టీసీ సంస్థకు అద్దెకు ఇప్పించి, దాని ద్వారా వచ్చే లాభాలతో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్నాం వ్యవసాయ ఆధారిత జిల్లా అయిన ఖమ్మంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ తీసుకువచ్చి మహిళలను భాగస్వాములు చేయాలని ప్రణాళికలు తయారు చేయిస్తున్నాం వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ఒక ఉద్యమం లాగా అధికారులు ముందుకు తీసుకువెళ్లాలి రాష్ట్రంలోని మహిళలను ప్రజా ప్రభుత్వం మహాలక్ష్మిలుగా కొలుస్తున్నది ఆర్టీసీలో మహిళలు ఉచితంగా ప్రయాణించే రవాణా డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల ఆర్టీసీకి 400 కోట్ల రూపాయలను చెల్లిస్తున్నది అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేసి ప్రభుత్వ బడుల నిర్వహణ బాధ్యత అప్పగించాం మహిళలు ఆర్థికంగా నిలదిక్కుకొని బలపడితే వారి కుటుంబం బలపడుతుందని ప్రజా ప్రభుత్వం భావిస్తున్నది

## ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం సహకరించండి

- సీఎంకి నివేదించి ప్రత్యేక డీఎస్సీ ద్వారా భర్తీ చేయించండి
- ఉర్దూ మీడియం నిరుద్యోగ ఉపాధ్యాయ సంఘం చీఫ్ విప్ మహేందర్ రెడ్డికి నివేదన







**హైదరాబాద్, అక్టోబర్ 27, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేసేందుకు సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ఉర్దూ మీడియం శిక్షణ పొందిన నిరుద్యోగ ఉపాధ్యాయ సంఘం అభ్యర్థించింది. తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డికి తాండూరులో వినతిపత్రం సమర్పించారు. ఆదివారం తాండూరులో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు క్యాంపు కార్యాలయం వద్ద శిక్షణ పొందిన నిరుద్యోగ ఉర్దూ మీడియం ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఖాజా పాషా, అబ్దుల్ నాసర్, అబ్రహాం, రేహాన్, అస్లం తదితరులు మహేందర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన ఉర్దూ మీడియం నిరుద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు రాష్ట్రంలో 666 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కాకుండా గత 20 ఏళ్లుగా ఉన్నాయని వివరించారు. గతంలో సీఎం గా ఉన్నప్పుడు కెసిఆర్ నిర్లక్ష్యం వహించారని ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఉర్దూ మీడియం పాఠశాలలు మూతపడకుండా చూస్తానన్న నేపథ్యంలో ఈ పోస్టులను ప్రత్యేక డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని వారు కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ తదితర కోటాలో మిగిలిపోయిన ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి మెరిట్ విధానం ద్వారా భర్తీ చేయాలని అందుకు సీఎం తో చర్చించాలని మహేందర్ రెడ్డి కి విన్నవించారు. అందుకు స్పందించిన మహేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి తో నిరుద్యోగుల సమస్యలను వివరిస్తానని, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో శిక్షణ పొందిన నిరుద్యోగ ఉర్దూ మీడియం అధ్యాపక అభ్యర్థులను భేటీ చేయించి సమస్యను పరిష్కరించి, రాష్ట్రంలో ఉర్దూ మీడియం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని మహేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు మహేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉండి ప్రత్యేక ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి కృషి చేశారని సంఘం నాయకులు ఆయనకు గుర్తుచేసి, మరోసారి అందరికీ సహకరించాలని వారు కోరారు.

## హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో తెలంగాణ సదర్ సమ్మేళనం

**హైదరాబాద్, అక్టోబర్ 27, నవభూమి ప్రతినిధి–** ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరైన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, సింగర్ రాహుల్ సిప్లిగంజ్, ఇతర నేతలు.

## మంత్రి శ్రీధర్ బాబును కాంగ్రెస్ నాయకులు





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27: (నవభూమి ప్రతినిధి)** రాష్ట్రఇన్ఫర్మేషన్టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని,మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారితో మర్యాద పూర్వకంగా కలిసిన సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు,సీనియర్ నాయకులు,యువ నాయకులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: మేయర్ నీలా



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27: (నవభూమి ప్రతినిధి)** మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని,16వ డివిజన్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్‌తో మర్యాద పూర్వకంగా కలిసిన ప్రైమ్ కాసెల్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు.ఈ సందర్భంగా వారి పలు సమస్యల పరిష్కారించాలనీ కోరుతు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు.

## బాచ్‌పల్లి సిఐ ఉపేందర్ యాదవ్‌కు ప్రశంసా పత్రం అందజేసిన సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి

**కుత్బుల్లాపూర్ అక్టోబర్:27 (నవభూమి ప్రతినిధి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ బాలానగర్ జోన్ పరిధిలోని కూకట్పల్లి డివిజన్ కు చెందిన బాచుపల్లి పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న ఉపేందర్ యాదవ్ కు ప్రశంసా పత్రం అందజేసిన సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.



### ఆటో కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన

# చట్టాలను రద్దు చెయ్యాలి

- ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమర్ ఖాన్






**కుత్బుల్లాపూర్ అక్టోబర్,27: (నవభూమి ప్రతినిధి)** ఏఐటీయూసీ ఆటో రిక్ష డ్రైవర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా మహాసభలు నేడు గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతితీలుగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసురత్నం,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్,ఆటో యూనియన్ కార్యదర్శి కృష్ణమూర్తి లు పాల్గొనగా ఏఐటీయూసీ జండాను ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉమర్ ఖాన్ ఎగురవెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం హిట్ట అండ్ రన్ చట్టం తీసుకువచ్చి డ్రైవర్లను కనీసం నిరూపణ లేకుండా 6లక్షల మరియు జైలు శిక్ష వెయ్యడం అనగారికమని 6 లక్షల రూపాయిలు ఉంటే డ్రైవర్లుగా ఎందుకు కొనసాగుతారని ఇది కేవలం ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభం తీసుకువచ్చి పేద మధ్యతరగతి ప్రజలకు అన్యాయం చెయ్యడేమానని బీజేపీ ప్రభుత్వం కు పేద మధ్య తరగతి ప్రజల పై ప్రేమ ఉంటే వెంటనే ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఫిట్నెస్,టాక్స్ పేరిట ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే ఆటో డ్రైవర్లకు ప్రభుత్వమే ప్రమాద భీమా కల్పించాలని పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకొని టాక్స్,సర్వీస్ చార్జీలను తగ్గించాలని కోరారు. బీజేపీ,కాంగ్రెస్,బి ఆర్ ఎస్ లాంటి అనేక బూర్జువా పార్టీలు కేవలం వాటి అధికారం కోసం యూనియన్ లు స్థాపిస్తాయని కానీ ఆయా పార్టీలు వారి అవసరాల కోసం పనిచేస్తాయే కాని వాటికి కార్మిక ఎజెండా ఉండవని కేవలం ఎర్రజండా అనుబంధ కార్మిక సంఘాలకు మాత్రమే కార్మిక రాజ్య దృష్టితో పనిచేస్తాయని కావున డ్రైవర్లు ఆయా రాజకీయ పార్టీలు వాటి రాజకీయ ఎజెండా తెలుసుకొని పనిచెయ్యాలని కోరారు. కార్మికుల కోసం ప్రజల కోసం విద్య,వైద్యం,నివసించడానికి ఇళ్లు,ఉద్యోగ భద్రత లాంటివి కేవలం కమ్యూనిస్టు ప్రభుత్వం లోనే సాధ్యమని కావున ఆటో డ్రైవర్లు కమ్యూనిస్టు పార్టీ ఎదుగుదలలో కృషి కోసం పనిచెయ్యాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్రావ్, ప్రజానాట్య మండలి కార్యదర్శి ప్రవీణ్, నాయకులు రాములు, బాబు, ఆటో యూనియన్ నాయకులు రాజకుమార్,రమేష్,పూర్ణచందర్, జహంగీర్,మస్తాన్, రాజమౌళి, చంద్రమౌళి,శ్రీనివాస్,కృష్ణ,శంకర్,మాజీ కౌన్సిలర్రసయ్య,జిల్లాలోని పలు మండలాల నుండి ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# 2వ రోజుకు మాలల మహాపాదయాత్ర

- మందకృష్ణ మాదిగ భుజం పైన తుపాకీ పెట్టి మోడీ మాలలను కాల్చుతున్నాడు
- తెలంగాణ రాష్ట్ర జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆరోపణ

**హైదరాబాద్, అక్టోబర్ 27, నవభూమి ప్రతినిధి–** 41 డిగ్రీల ఎండను సైతం లెక్క చేయకుండా పాల్వంచ, కొత్తగూడెం లలో 20 కేఎం పాదయాత్ర కొనసాగింపు, తెలంగాణ రాష్ట్ర జాతీయ మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ చేపట్టిన మాలల మహా పాదయాత్రలో భాగంగా 2వ రోజు పాల్వంచ మండలంలోనిలి లిజగన్నాధపురం పెద్దమ్మ గుడి నుండి మొదలైన ఈ పాదయాత్రకు పాల్వంచ పట్టణ జాతీయ మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు దారా చిరంజీవి ఆధ్వర్యంలో పాదయాత్రకు స్వాగతం పలికారు. ఈ పాదయాత్ర పెద్దమ్మ గుడి నుండి మొదలై కేశవపురం, సీతానగర్, బసవతారకం కాలనీ, లక్ష్మీదేవి పల్లి, ఇందిరా కాలనీ, వెల్కమ్ గేట్, బస్టాండ్ సెంటర్ మీదుగా అంబేద్కర్ సెంటర్ చేరుకున్న అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర జాతీయ మాల మహానాడు అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ... మంద కృష్ణ మాదిగ మాలల మీద విషం చిమ్ముతూ మాలలు మనవాదులు అంటూ వర్గీకరణకు అనుకూలంగా మోడీతో చేయి కలిపి దళితులను విడదీసే ప్రయత్నం చేస్తున్నారు. మందకృష్ణ మాదిగ భుజం పైన తుపాకీ పెట్టి మోడీ మాలలను కాల్చే ప్రయత్నం చేస్తున్నాడని దుయ్యబట్టారు. దళితులను విడదీసే కుట్రలో రాజకీయ పార్టీలు వేస్తున్న ఎత్తుగడలో భాగమే ఎస్సీ వర్గీకరణ అంశమని, దాన్ని తిప్పి కొట్టేందుకు దళితులంతా ఏకమై రాజ్యాధికారం వైపున అడుగులు వేయాలనే ఉద్దేశంతో మాలల మహా పాదయాత్రను చేపట్టామన్నారు. ఈ పాదయాత్రలో జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాగరి వెంకటస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్ రావు, జిల్లా నాయకులు పెంకి శ్రీనివాసరావు, పల్లంటి రమేష్, పల్లంటి హరీష్ నామా నవీన్, వాసుమల్ల గౌతమ్ వెంకన్న, బర్ల వెంకటరత్నం, కొప్పుల సీతారాములు, నీలం జయరాజ్, వెంకన్న మేస్త్రి, సునీల్,జి వి రత్నం, తంబళ్ల రమాదేవి, నిచ్చల్, కొచ్చర్ల విజయ్, గొర్రె ముచ్చు సుధాకర్, బాలస్వామి, కళ్యాణ్, చిన్నారి తదితరులు పాల్గొన్నారు









# సదరు, గోపూజలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 27:(నవభూమి ప్రతినిధి)** సిఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్ ,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ గోపూజ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్న టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు యాదవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పోలీసు అమర వీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తుచేసుకోవాలి: సీఐ రవికుమార్

## చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో క్యాండిల్ ర్యాలీ



**కాప్రా, అక్టోబర్ 27,(నవభూమి న్యూస్):** పోలీసు అమర వీరులు త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని, వారి సేవలు మరువలేనివని చర్లపల్లి ఇన్స్పెక్టర్ రవి కుమార్ తెలిపారు. చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద చర్లపల్లి లో అమర వీరుల వారోత్సవాలలో బాగంగా ఆదివారం సాయంత్రం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమర వీరులకు జోహర్లు, పోలీసు అమర వీరుల ఆశయాలు సాధిస్తాం అంటు నినాధాలు చేస్తు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవికుమార్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువ లేనివని, వారి ఆశయ సాధన కోసం పోలీసులు, యువత కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శేఖర్, నరసింహారావు, హరిందర్, మహమ్మద్ ఖలీల్ లతో పాటు వివిధ పార్టీల నాయకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొర్లపాటి శుభకార్యంలో లింగం రాంబాబు

**చింతకాని, నవభూమి, అక్టోబర్ 27:** మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కొర్లపాటి అంజయ్య , జ్యోతి దంపతుల కుమార్తెలు నాగరాణి, భాను శ్రీ ఓణీల వేడుక కార్యక్రమానికి చింతకాని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు హాజరైనారు.

# ఆదివారం ఉదయం హైదరాబాదు నుండి బయలుదేరిన బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్,సభ్యులు







**హైదరాబాద్, అక్టోబర్ 27, నవభూమి ప్రతినిధి–** ఆదివారం ఉదయం హైదరాబాదు నుండి బయలుదేరిన బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు ప్రత్యేక అధికారి జి. సతీష్ కుమార్ నిజామాబాద్ ఆర్ అండ్ బిగెస్ట్ హౌస్ చేరుకొని అక్కడ నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్...(రెవెన్యూ), డిస్ట్రిక్ట్ బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్, ఆర్డీవో నిజామాబాద్ మరియు ఇతర జిల్లా అధికారులతో కలిసి రాష్ట్రంలో జరగబోతున్న సమగ్ర కులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ సర్వే ఏర్పాట్ల గురించి చర్చించడం జరిగింది. ఈనెల 29 న నిజామాబాద్ లో జరగబోయే బీసీ కమిషన్ బహిరంగ విచారణ ఏర్పాట్ల గురించి సమీక్షించడం జరిగింది. తదనంతరం అక్కడనుండి 5 గంటలకు బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి బయలుదేరి అమ్మ వారిని దర్శనం చేసుకుని రాష్ట్రంలో చేపట్టబోయే బహిరంగ విచారణ కార్యక్రమాలు సమగ్ర కులాల ఆర్థిక, సామాజిక, రాజకీయ సర్వే కార్యక్రమం విజయవంతం కావాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగింది. అంతకు ముందు ఆలయ అధికారులు బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మీ రంగు ప్రత్యేక అధికారి జి సతీష్ కుమార్ ను పూర్ణకుంభం తో స్వాగతం పలికి అమ్మవారి శేష వస్త్రాలను తీర్థ ప్రసాదాలను అందించడం జరిగింది. బాసర నుండి బయలుదేరి రాత్రికి ఈ బృందం అదిలాబాద్ కు చేరుకుంటుంది.

# సమ సమాజ నిర్మాణంలో బౌద్ధం ప్రజలందరికీ ఆచరణీయం

■ మహా ఉపాసక మాదరి సుధాకర్












**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి , అక్టోబర్ 27 :** భారతదేశంలో సమ సమాజ నిర్మాణంలో బౌద్ధం ప్రజలందరికీ ఆచరణీయమని మహా ఉపాసక్ మాదరి సుధాకర్ తెలిపారు . ఆదివారం లోతుకుంట అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతివారం నిర్వహిస్తున్న జ్ఞానమాల 86 వ వారం కార్యక్రమంలో ఆయన పాల్గొని విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన బౌద్ధం వల్ల సమ సమాజంలో శాంతి ప్రజల మధ్య సౌభా త్రిత్వం నెలకొని సుఖ శాంతులతో ఉంటారని అని చెప్పారు . ప్రతివారం జ్ఞానమాల నిర్వహించడం వల్ల కొత్త కొత్త అంశాల పైన చర్చ జరగటంతో సభ్యుల మధ్య సఖ్యత పెరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మహా ఉపాసక్ అనంత రాజ్ , పురం పురం కన్నయ్యలు పాల్గొన్నారు

**ఓల్డ్ ఆల్వాల్ అంబేద్కర్ నగర్‌లో**

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ , గద్దర్ అభిమానుల సంఘాల ఆధ్వర్యంలో దళితరత్న గంపల రాజయ్య ఆధ్వర్యంలో 71 వారాలుగా జ్ఞానమాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి అంబేద్కర్ యువజన సంఘం తరపున జై భీమలు మరియు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈకార్యక్రమంలో సభా అధ్యక్షులు దళితరత్న .రా జయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ దళిత రత్న సి .ఎల్ .కృష్ణ సభ్యులు కోశాధికారి దప్పు ఆనంద్, జాయింట్ సెక్రటరీ ఆర్.బాలరాజ్, ఎం.సురేష్, కే.పి.రామచందర్, ఎల్లమయ్య, నరసింహ, దళిత విమోచన శక్తి అధ్యక్షులు మూర్తి, శ్రీనివాస్, ఎం .రవిలు పాల్గొన్నారు.

**యాప్రాల్‌లో**

ఆదివారము యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి 41వ జ్ఞానమాల సమర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల నర్సింగరావు,బి కృష్ణ ,ఆలూరి రామచందర్, డి.వై .కృష్ణ, అధ్యక్షులు మహేష్ కుమార్, ట్రెజరర్ కే బాలయ్య, సీనియర్ సభ్యులు యాదగిరి ,మాణిక్, రాజ్ ,రాచరవి, గాలం కృష్ణ, మున్నగవారు పాల్గొని జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

**కౌకూర్‌లో**

మచ్చ బొల్లారం 133 డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 40 వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మహిళా నాయకురాలు శ్రీమతి జక్కుల భాగ్యమ్మ. దొంతు లక్ష్మీబాయి. హెచ్ మంగా. మహనీయులకు పూల మాలలు వేయగా (జేబీఎస్) వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి బాల నరసింహ. ట్రెజరర్ బొగ్గుల రవీంద్రనాథ్. మేకల రమేష్ .వీ రవి. పిఎస్ దత్త స్వరూప్. మొదలగువారు పాల్గొని జై భీమ్ నినాదాలతో మహనీయులకు ఘనంగా నివాళులు అర్పించారు.

## కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చిన అనారోగ్య సమస్యలు వచ్చిన తెలుగుదేశం పార్టీ అండ దండలు



**మేడ్చల్-నవభూమి :** మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మండలం టీటీడీపి మాజీ అధ్యక్షులు ఘనపూర్ మాజీ సర్పంచ్ అయినటువంటి వేముల సంజీవ గౌడ్ సతీమణి వేముల రాజమణి అనారోగ్యంతో బాధపడుతున్నాందున్నా ఆదివారం ఉదయం 9 గంటలకి టీడీపీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు మన తెలంగాణ రాష్ట్ర టీటీడీపి మాజీ అధ్యక్షులు పొలిటిబ్యూరో సభ్యులు షాద్ నగర్ మాజీ ఎం ఎల్ ఏ బక్కిని నరసింహులు వచ్చి ఆమెను పరామర్శించిన మనో ధైర్యం చెప్పడం జరిగింది. కార్యకర్తలకు ఎటువంటి కష్టం వచ్చిన అనారోగ్య సమస్యలు వచ్చిన తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది అని అయన చెప్పడం జరిగింది. ఈ యొక్క సమస్యను జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తాను అని బక్కిని నర్సింహులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో మల్కాజ్గిరి పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు కందికంటి అశోక్ కుమార్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఇన్చార్జి సుంకరి వెంకటేష్, నాగారం మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు కొండా జంగారెడ్డి, దమ్మాయిగూడ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు కృష్ణారావు, కోటేశ్వరరావు, టీటీడీపి ఘట్ కేసర్ మండల మాజీ ఉపాఅధ్యక్షులు సామల జగన్మోహనరెడ్డి ఘట్ కేసర్ మున్సిపల్ నాయకులు టి. మహేష్, పాటి సురేందర్ రెడ్డి,జి. చంద్రయ్య, పీర్జాదిగూడ మున్సిపల్ నాయకులు ఎం డి యాసిన్, యాసరం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 5కె రన్ ఫిజికల్ ఫిట్నెస్ అవార్నెస్ కార్యక్రమం

**కుత్బుల్లాపూర్, అక్టోబర్: 27 (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల మెయిన్ రోడ్ లో డెకత్ లన్ వద్ద మనోహర్ ట్రస్ట్ సభ్యులు అనంత్ కుమార్ దినేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 5%ఎ% రన్ ఫిజికల్ ఫిట్నెస్ అవార్నెస్ కార్యక్రమం లో పాల్గొని 5%ఎ% రన్ ని ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.








# కడియం శ్రీహరి కేసీఆర్,కేటీఆర్‌లపై అనుచిత వ్యాఖ్యలు

- మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య ప్రెస్ మీట్ తెలంగాణ భవన్



**హైదరాబాద్, అక్టోబర్ 27, నవ భూమి ప్రతినిధి-** కడియం శ్రీహరి శుద్ధపూసలా మాట్లాడుతున్నారు రాజకీయ వ్యభిచారిలాగా కడియం శ్రీహరి వ్యవహరిస్తున్నారు టీడీపీ ఎమ్మెల్యే పదవికి,డిప్యూటీ స్పీకర్ పదవికి కేసీఆర్ రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీ పెట్టారు అనేక సందర్భాల్లో కేసీఆర్ ఎమ్మెల్యే,ఎంపీ పదవులకు రాజీనామా చేశారు కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేశారు కడియం శ్రీహరి ముందు బెంచి నుండి వెనుక బెంచిలో కూర్చునే స్థాయికి వచ్చారు ఫిరాయింపు చట్టాలపై గౌరవం ఉందని కడియం శ్రీహరి మాట్లాడటం సిగ్గుచేటు 1994 లో కడియం శ్రీహరికి ఎమ్మెల్యే అయ్యేనాటికి డొక్కు స్కూటర్ ఉండేది ఎన్టీఆర్ పిలిచి కడియం శ్రీహరిని ఎమ్మెల్యే చేసి మంత్రిని చేశారు ఎన్టీఆర్ కు కడియం వెన్నుపోటు పొడిచి చంద్రబాబుతో జత కలిశారు సాంఘీక సంక్షేమ శాఖా మంత్రిగా చేసి కడియం కుబేరుడు అయ్యారు మంత్రిగా కడియం శ్రీహరి 8 శాతం కమీషన్ తీసుకున్నారు శ్రీహరి కుమార్తె ఎంపీ కావ్య,అల్లుడు నజీర్ హాంకాంగ్,సింగపూర్ లో ఆస్తులు కొనుక్కున్నారు చంద్రబాబు హయాంలో విద్యాశాఖామంత్రిగా ఒక్కో డీఈఓ పోస్టును రెండు కోట్లకు కడియం శ్రీహరిఅమ్ముకున్నారు ఒక్కో హైడల్ ప్రాజెక్టులో కడియం ఐదు కోట్లు తీసుకున్నారు కడియం శ్రీహరి దేవాదుల ప్రాజెక్టుకు వ్యతిరేకంగా పని చేశారు కడియం శ్రీహరికి దళిత దొరగా పేరు పెట్టారు 1999 లో ఒక్కో ఓటుకు కడియం శ్రీహరి 500 రూపాయలు ఇచ్చి నాపై గెలిచారు ఒక పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచి వేరే పార్టీలో చేరితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి నేను కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరాను కడియం శ్రీహరి పదవుల్లో ఉండి పార్టీలు మారారు నాపైన లేనిపోనివి చెప్పి కడియం శ్రీహరి నా డిప్యూటీ సీఎం పదవిని లాక్కున్నారు నేను 12 సంవత్సరాలుగా స్టేషన్ ఘన్ పూర్ లో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేశాను కేసీఆర్ ను కడియం శ్రీహరి నమ్మకద్రోహం చేశారు శ్రీహరి బ్లాక్మెయిల్ చేసి బిడ్డకు ఎంపీ టిక్కెట్ ఇప్పించుకున్నారు కేసీఆర్ ఎంపీ టిక్కెట్ ఇచ్చి పార్టీ ఫండ్ ఇచ్చాక కడియం శ్రీహరి పార్టీ మారారు కేసీఆర్ కడియం శ్రీహరికి ఏం తక్కువ చేశాడు కడియం శ్రీహరిని కేసీఆర్ ఎంపీ,డిప్యూటీ సీఎం,ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారు కడియం శ్రీహరి అభివృద్ధి నిరోధకుడు స్టేషన్ ఘన్ పూర్ కు టెక్స్ టైల్ పార్క్,డిగ్రీ కళాశాల రాకుండా చేశారు స్టేషన్ ఘన్ పూర్ ను మున్సిపాలిటీ కాకుండా చేశారు కడియం శ్రీహరి ఎప్పుడు గెలిచినా తక్కువ మెజారిటీతో గెలిచారు కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాఫ్ అయింది ఆరు గ్యారెంటీలను అటకెక్కించారు రేవంత్ రెడ్డికి కడియం శ్రీహరి వంత పాడుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల్లో కూలిపోతుందని కడియం శ్రీహరి అన్నారు స్థాయిని మరిచి కేసీఆర్ ను కడియం శ్రీహరి విమర్శిస్తే చూస్తూ ఊరుకోము

# ఆటోమొబైల్ రంగంలో భవిష్యత్తు విద్యుత్ వాహనలదే

- కాంగ్రెస్ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి
- తుర్కయంజాల్‌లో ఎలక్ట్రిక్ వెహికల్ షోరూమ్ ప్రారంభం





**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27 (నవభూమి ప్రతినిధి):** ఆటోమొబైల్ రంగంలో విద్యుత్ వాహనాలకు మంచి భవిష్యత్ ఉందని, ఈ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు, కాంగ్రెస్ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో (ఎడిఎంఎస్) సిద్ధి వినాయక ఎలక్ట్రిక్ వాహనాల షోరూంను ఆయన సతీ సమేతంగా హాజరై స్థానిక కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో పెట్రోల్ కు, డీజిల్ కు బదులుగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతుందని చెప్పారు. రాబోయే కాలంలో పర్యావరణాన్ని రక్షించాలన్న దృక్పథంతో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేసి పర్యావరణంతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వల్ల వాయువు, శబ్ద కాలుష్యం ఉండదని కాబట్టి వీటికి భవిష్యత్తులో మంచి డిమాండ్ రాబోతుందనీ అన్నారు. అలాగే పెట్రోల్, డీజిల్ వాడకంతో ఇంధన దిగుమతుల వల్ల ఇతర దేశాలు బాగుపడుతున్నట్లు తెలిపారు. అందుకే ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించి దేశీయ ఆర్థిక వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని చెప్పారు. ప్రతి ఒక్కరు కాలుష్య రహిత సమాజం కోసం పాటుపడాలన్నారు. ఈ సిద్ధి వినాయక ఎలక్ట్రిక్ మోటార్ షోరూమ్ యజమాన్యం వారిని శాలువాలతో సన్మానించారు. ఆదివారం రోజు వాహనాలు కొనుగోలు చేసిన వాహనదారులకు రాష్ట్ర రోడ్లు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి చేతుల మీదుగా వాహనాలు అందజేశారు. భవిష్యత్తులో ఈ వ్యాపారస్తులు మరిన్ని షోరూంలో ఏర్పాటు చేసి దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు.

# భట్టి విక్రమార్కకు ఉద్యోగుల సన్మానం

- డిఎ ప్రకటించినందుకు ఉద్యోగుల సంబరాలు

**ఖమ్మంనగరం, నవభూమి,అక్టోబర్27:** ఖమ్మంలో ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసి కృత్ణతలు తెలిపిన ఉద్యోగ జెఏసి నేతలు క్లిష్టసమయంలో సైతం ఉద్యోగులపై మమకారంతో డి ఏ ప్రకటించినందుకు గాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కు ఉద్యోగ సంఘాల నేతలు కృత్ణతలు తెలిపారు. ఆదివారం ఖమ్మం పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో ఉద్యోగ సంఘాల నేతలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి సత్కరించారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా ఉద్యోగుల గురించి ఆలోచించిన ప్రభుత్వం నిజంగా ఉద్యోగ పక్షపాతీ అని అన్నారు. ఆర్థిక మంత్రిగా ఉద్యోగుల బాగోగులు అలోచించి డి ఏ ప్రకటించడం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నది సాహసోపేపేత నిర్ణయమని నేతలు పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్ర జె ఏ సి అధ్యక్షులు మారం జగదీశ్వర్ సైతం హర్షం వ్యక్తం చేశారాన్నారు. అలాగే నవంబర్ 3వ తేదీన ఖమ్మం లో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధన కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర జేఏసీ వైస్%జీ% చైర్మన్ దేవరకొండ సైదులు, టీజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీఓస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, గంగవరపు బాలకృష్ణ, కొమరగిరి దుర్గాప్రసాద్, తాల్లూరి శ్రీకాంత్, ఎర్రా రమేష్, ఆంజనేయులు, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, రుక్మారావు, శంకర్, అస్లాం, మట్టా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అధికారికంగా సదర్ సమ్మేళనం జరపడం సంతోషం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

## యాదవుల అభివృద్ధికి సర్కారు కట్టుబడి ఉంది

## టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడ్చల్-నవభూమి :** యాదవ సోదరులు దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసుకునే సదర్ ఉత్సవాలను ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుకోవడం సంతోషకరమైన అంశమని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం నాడు ఇందిరా పార్క్ వద్ద ఏర్పాటు ఏర్పాటు చేసిన సదర్ సమ్మేళనం కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... నేడు హైదరాబాదు, శివారు ప్రాంతాల అభివృద్ధిలో యాదవుల పాత్ర చాలా వరకు ఉందని అన్నారు. సదర్ అనేది యాదవుల ఖదార్ అని అందుకే ప్రతి దీపావళి పండుగ సందర్భంగా సదర్ ఉత్సవాలు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో కూడా యాదవులకు కాంగ్రెస్ పార్టీ సర్కారు సముచిత స్థానం ఇవ్వాలని కోరారు.











# గ్లోబల్ చెంజియోలాజికల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహణ

- చీఫ్ గెస్ట్‌గా జస్టిస్ జి చంద్రయ్య
- సెమినార్ ప్రెసిడెంట్‌గా ప్రొఫెసర్ డి ఎం రవి ప్రసాద్
- ట్రస్ట్ ప్రెసిడెంట్‌గా వేముల కొండల్ గౌడ్




**ఎల్బీ నగర్ నవభూమి ప్రతినిధి -** 27 10 2024 ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సెమినార్ బి సి సి ఈ భవన్లో నిర్వహణ రవి ప్రసాద్ మాట్లాడుతూ మిత్రులారా ఆధునిక సమాజంలో అనేక దేశాలు మూడవ ప్రపంచ యుద్ధానికి ముహూర్తాలు వెతుకుతున్నాయి యుద్ధం వస్తే దేశాలు మతాలు జాతులు విభేదాలు భూమి మీద గడ్డి పూస కూడా మిగలదు ఈ ప్రకృతిని నాశనం చేయడానికి మతాలు గతం నుంచి అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి అయినా మనం మిగిలిపోయినాం కనుక మనల్ని మనం రక్షించుకోవడానికి మనుషులను మనుషులుగా గౌరవించేటటువంటి ప్రత్యామ్నాయ మతాన్ని ప్రపంచాన్ని మానవతను రక్షించడానికి ప్రేమ మతాన్ని కనుగొని అభివృద్ధి చేసి మనిషిని మనిషి ప్రేమించే విధంగా యుద్ధాలు లేని విభేదాలు లేని సమాజ నిర్మాణానికి ప్రేమ మతంతో ఈ విశ్వాసాన్ని కాపాడుకుందాం అని కొనియాడారు జస్టిస్ చంద్రయ్య మాట్లాడుతూ ప్రేమ మతం అంటే నిర్వచనం ప్రేమ అంటే కలిసి జీవనోపాధి గడపడం మతం అంటే జీవన విధానం ప్రేమ సమాజంలో నశించిపోతుంది కాబట్టి దానిని బ్రతికించుకోవలసిన అవసరం ఉంది నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ హ్యూమన్ రైట్స్ రాజ్యాంగం ప్రకారం మనకు అందుబాటులో ఉన్నాయి ఇవన్నీ రాజకీయ పార్టీల మీద ఆధారపడి ఉండటం వలన కమిషన్ చైర్ పర్సన్స్ లేరు అని తెలియజేశారు డాక్టర్ శ్యామల ఇజ్రాయల్ మాట్లాడుతూ అనేక రకాల సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేను చేంజ్ యో లాజికల్ ట్రస్ట్ మతం ప్రేమ విధానాలు యావత్ ప్రపంచం మొత్తం మీద పనిచేస్తున్న అంశం ఈ కార్యక్రమం మీద పూర్తి అవగాహనతో ప్రజల మధ్యకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది అని తెలియచేశారు చేంజ్ యో లాజికల్ ట్రస్టు (ఫౌండర్)అధ్యక్షులు వేముల కొండల్ గౌడ్ మాట్లాడుతూ మా యొక్క ఆహ్వానాన్ని మన్నించి మీరు ఇచ్చిన సలహాలు సూచనలు పాటిస్తూ ప్రేమ మతం సిద్ధాంతాన్ని క్షేత్రస్థాయిలో తెలియజేస్తామని చెప్పారు హాజరైన వారికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గౌరవనీయులు శివకుమార్ : వెంకటస్వామి మేజర్ వరప్రసాద్ జ్ఞాన ప్రకాష్ శ్యామల బానోతు బొంద్యాలు ప్రొఫెసర్ ప్రభంజన్ ప్రొఫెసర్ వాసు ఇంద్రవెల్లి గోవర్ధన్ చామకూర రాజు కె.వి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## గ్రూప్ 1 అభ్యర్థులకు 7 రోజుల పాటు

# 160 మంది అభ్యర్థులకు వసతి, భోజనాల

- గ్రూప్ వన్ అభ్యర్థులకు 7 రోజుల పాటు 160 మంది అభ్యర్థులకు వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి, భోజనాల ప్రాంగణాన్ని సందర్శించిన మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్





**మేడ్చల్-నవభూమి :** మేడ్చల్ నియోజకవర్గం ఘట్ కేసర్ మండలంలో గ్రూప్ వన్ అభ్యర్థులకు 7 రోజుల పాటు 160 మంది అభ్యర్థులకు వైఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి, బోజనాల ప్రాంగణాన్ని సందర్శించిన మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ సమాజంలో ప్రతి సమస్యపై తనదైన రీతిలో చేయుతననిందించే వారు బహు అరుదుగా ఉంటారు, ఆ అరుదైన వ్యక్తుల్లో వైఎస్ఆర్ ఒకడుగా చరిత్రలో నిలిచిపోతాడు. రాష్ట్ర అత్యున్నత ఉద్యోగాలు గ్రూపు 1 కొరకు జరుగుతున్న ఉద్యోగార్థులకు అండగా భోజనం వసతి కల్పిస్తున్న ఏనుగు సుదర్శన్ రెడ్డికి ధన్యవాదాలు పుష్కర కాలం తరువాత జరుగుతున్న ఉద్యోగ పరీక్షలకు లైబ్రరీల్లో,హాస్టళ్లలో పుస్తకాలతో కుస్తీ పట్టిన వారు ఒక వేళ ఉద్యోగాలకు ఎంపిక కాకపోయినప్పటికీ తమ విద్యను,తెలివితేటలను ఉద్యోగాల కల్పనలు చేసే స్థాయికి ఎదగాలి. ఉద్యోగాలు సాధించిన వారు పరిపాలనలో ప్రజల ఉన్నతి కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇదే సందర్భంలో ఆయా అభ్యర్థులకు వైఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా స్టడి మెటీరియల్ ను అందించడం జరిగింది.

# కందిపాడు గ్రామంలో సరైన వైద్యం అందక మహిళ మృతి





**చర్ల అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కందిపాడు గ్రామం గత 15 రోజుల నుండి విష జ్వరాలతో పోరాడుతున్న ఆదివాసీలు పట్టించుకోని అధికారులు సుమారు పది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా జ్వరాలతో తీవ్ర మంచినీళ్ల సమస్యతో సతమతమవుతున్న ఆదివాసి ప్రజలు కన్నెత్తి కూడా చూడని అధికారులు. మెడికల్ క్యాంపులు పెట్టినా కానీ ప్రయోజనం లేని వైద్యం తీవ్ర జ్వరంతో శనివారం ఉదయం మడివి శైలజ మృతి చెందగా మరో మూడు కుటుంబాలకి డెంగ్యూ జ్వరంతో ఉన్నారని కుటుంబ సభ్యులు వెల్లడించారు. కానీ కందిపాడు ప్రజలకు వైద్యం అందని ద్రాక్షాల మారుతుంది. చర్ల మండలానికి కూతవేటు దూరంలో ఉన్న కందిపాడు గ్రామంలో సుమారు 60 కుటుంబాలు నివసిస్తున్నాయి. పక్కనే తాళి పేరు రిజర్వాయర్ ఉన్న కానీ తాగడానికి గుక్కెడు నీళ్లు రావు మిషన్ భగీరథ పైపులు మాత్రం వేశారు. కానీ నీళ్లు రావు బోరింగ్ చేతి పంపుల ద్వారా నీళ్లు తాగడం వల్ల మాకు అనారోగ్యం ఏర్పడిందని కొందరు స్థానికులు వెల్లడించారు గ్రామపంచాయతీ వారు కనీసం దోమల మందు పిచికారి చేయాలని బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని రోడ్డు సౌకర్యం సరిగా లేదని మా కందిపాడు గ్రామం పై ఇంత చిన్నచూపు ఎందుకని ఆదివాసీలు అంటే అధికారులకు చులకనగా చూడటం ఎందుకు అని గ్రామస్తులు అధికారులను ప్రశ్నించారు.


# డబుల్ బెడ్ ఇళ్ల వద్ద గుట్టలు గుట్టలుగా పేరుకుపోయిన వేస్ట్ మెటీరియల్- పట్టించుకోని మున్సిపల్ అధికారులు













**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 27:(నవభూమి ప్రతినిధి)** గతంలో బిఆర్ఎస్ నాయకులు-ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు సహకారంతో హైదరాబాదులో వేస్ట్ మెటీరియల్ అంతా బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఉందా పక్కన డంపింగ్, ప్రతి టిప్పర్‌కి రేట్ కట్టి వసూలు చేస్తూ కొండంను తయారు చేస్తున్నా, చర్యలు తీసుకొని మునిసిపల్ అధికారులు పట్టించుకోని ప్రజా ప్రతినిధులు

# సమష్టిగా పని చేద్దాం: అత్యధిక సభ్యత్వాలు చేద్దాం

■ బిజెపి జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్





**కొత్తగూడెం అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం జిల్లా బీజేపీ పార్టీ జిల్లా కార్యాలయం లో సభ్యత్వ నమోదు -2024 కార్యక్రమం కు సంబంధించి ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు రంగాకిరణ్ మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాలో బీజేపీ సభ్యత్వాలకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది అని అన్నారు. మిగిలిన రాజకీయ పార్టీ ల లాగ రకరకాల ఆశలు చూపి సభ్యత్వ నమోదు బీజేపీ పార్టీ చెయ్యదు అని అన్నారు. ఈ దేశం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని రాష్ట్రాల్లో పార్టీ లకు అతీతంగా ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న మోడీ ని ప్రపంచమే ఈ రోజు మెచ్చుకుంటుంది అని అన్నారు. సభ్యత్వ నమోదు లో పూర్తి ఏజెన్సీ, అడవి ప్రాంతం జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో అనుకున్న స్థాయి లో పార్టీ సభ్యత్వ నమోదు కావడం వెనుక బీజేపీ పార్టీ నాయకుల కార్యకర్తల సమిష్టి కృషి ఉంది అని అన్నారు. ముఖ్యంగా ఇతర పార్టీ ల ఒత్తిడి బెదిరింపులను సైతం లెక్క చెయ్యకుండా పార్టీ సభ్యత్వ నమోదు లో పాల్గొంటున్న మండల అధ్యక్షులకు, ముఖ్య నాయకులకు అభినందనలు అని అన్నారు. సుమారు నాలుగు వందల పై చిలుకు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన నరేంద్ర మోడీని ఈ దేశ ప్రజలు వరుసగా మూడొవసారి ప్రధాన ని చేశారు .ఏ పార్టీ లో లేని విధంగా ఒక్క బీజేపీ పార్టీ లో మాత్రమే కార్యకర్త ల కు అత్యున్నత పదవులు ఇచ్చే పార్టీ బీజేపీ అని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల తో పోటీ పడి అభివృద్ధి చేస్తున్న మోడీ కి మనం అందరం మద్దతు ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా పార్టీ లో ప్రతి నాయకుడు కనీసం వంద సాధారణ సభ్యత్వాలు పై చిలుకు చెయ్యాలని వంద సాధారణ సభ్యత్వాలు చేసిన ప్రతి ఒక్కరికి పార్టీ క్రియాశీల సభ్యత్వం వస్తుందని అన్నారు భద్రాద్రి జిల్లా లోని ప్రతి నాయకుడు మిగిలిన ఈ నాలుగు రోజుల్లో వ్యక్తి గత పనులను సైతం పక్కన పెట్టి సభ్యత్వ కార్యక్రమం లో పాల్గొని పార్టీ పటిష్ఠతకు కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ పొనిశెట్టి వెంకటేశ్వర్లు,కో కన్వీనర్ లు కొలికపోగు ముసలయ్య,బైరి నిర్మల,సభ్యత్వ మానిటరింగ్ కమిటీ సభ్యులు కుంజా ధర్మ,కొదమసింహ పాండురంగ చార్యులు,ఓబీసీ జిల్లా మాజీ అధ్యక్షులు ఆకుల నాగేశ్వరావుగౌడ్ ,గొట్టిపోళ్ల శ్రీనివాస్ (అశ్వారావు పేట కన్వీనర్) జిల్లా కార్యదర్శి నోముల రమేష్,గొడుగు శ్రీధర్ (కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు),భూక్యా రాజేష్ నాయక్ (సుజాత నగర్ మండల అధ్యక్షులు), మాలోత్ గాంధీ(లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు ), పోలోజు క్రాంతి (పాల్వంచ మండల అధ్యక్షులు), బండారి చందు(అశ్వారావు పేట మండల అధ్యక్షులు)గుగులోత్ శంకర్ (ములకలపల్లి మండల అధ్యక్షులు), బాలకిరణ్ (అన్నపరెడ్డి పల్లి మండల అధ్యక్షులు,బడే రమేష్ (చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి), మాదారపు లక్ష్మణ్ (పాల్వంచ పట్టణ ప్రధాన కార్యదర్శి), రంగు లక్ష్మణ్ (చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి), మాలోత్ ప్రశాంత్(గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి), భూక్యా రాంపండు (చంద్రుగొండ మండల ప్రధాన కార్యదర్శి )బానోత్ రాజేష్, ఇంద్ర సేన నాయక్,రామారావు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

**టేకులపల్లి అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి :** టేకులపల్లి, సింగరేణి కెఓసి ప్రాజెక్ట్ పిఓ కార్యాలయ ఆవరణలో కాంట్రాక్ట్ కార్మికుల మాస్టర్ అడ్డా వద్ద జరిగిన సమావేశంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) యూనియన్ అనుబంధ సంస్థ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు 2017లో పెంచారని, గత ఏడు సంవత్సరాల కాలంలో కార్మికుల జీతాలు పెంచలేదన్నారు. గత పది సంవత్సరాలు పరిపాలన చేసిన కేసీఆర్ అన్ని రకాల కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచి, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు లేరని అబద్ధాలు మాట్లాడిన కెసిఆర్ కు సింగరేణిలో తగిన గుణపాఠం కాంట్రాక్టు కార్మికులు చెప్పారన్నారు. ప్రజా పాలన అందిస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం కాలం కావస్తుంది, కాంట్రాక్ట్ కార్మికులందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేతనాలు పెంచుతారని గంపెడాశతోఎదురుచూస్తున్నారని

కాలయాపన చేయకుండా వెంటనే సింగరేణిలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. 2012 నవంబర్లో 8వ వేతన ఒప్పందం చర్చల్లో కోల్




ఇండియా వేతన ఒప్పందం హైపవర్ కమిటీ వేతనాలైనా, జీవో నెంబర్ 22 కు గెజిట్ చేసి వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపుల సుందర్, మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న, ధ్రువ కుమార్, యాకూబ్ పాషా, సైదులు, వేణు, రామ్ కుమార్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, బాలు, నరేష్, రవి, రాజశేఖర్ పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు జయప్రదం చెయ్యండి

■ సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా




**కొత్తగూడెం అక్టోబర్ 27 నవభూమి ప్రతినిధి:** ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ వేడుకలు జిల్లా మొత్తం ఘనంగా జరపాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబీర్ పాషా విజ్ఞప్తి చేశారు. ఆదివారం కొత్తగూడెం శేషగిరిభవన్ లో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య అధ్యకతన నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న సాబీర్ పాషా మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం లో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిన చరిత్ర ఘనమైనది అని ఏఐటీయూసీ లో లాల లజపతి రాయ్, నెహ్రు, వివి గిరి, సుభాష్ ఛంద్ర బోస్, సరోజని దేవి, భగత్ సింగ్, డాంగే, ఇంద్ర జిత్ గుప్తా. బర్ధన్, గురుదస్ దాస్ గుప్తా. లాంటి గొప్ప వారు ఏఐటీయూసీ లో నాయకత్వం వహించారు అని అన్నారు ఈ సమావేశం లో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31 న ఏర్పాటు జరిగిన తర్వాత కార్మికులు కు అనేక సంక్షేమ చట్టాలు,హక్కులు, సాధించిన ఏఐటీయూసీ 104 ఏళ్ళు పూర్తి చేసుకొని 105 ఏళ్ల ఆవిర్భావ వేడుకలు కు సిద్ధం అవుతుంది అని జిల్లా మొత్తం అన్ని కార్మిక అడ్డలు వద్ద జెండా ఆవిష్కరణ లు చెయ్యాలి అని కార్యకర్తలు కు విజ్ఞప్తి చేశారు. మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించిన 29 చట్టాలు ని 4 కోడ్ లుగా మార్చి హక్కులు లేకుండా యాజమాన్యం లకు తొత్తు లుగా చట్టాలు మార్పులు చేశారు అని ఆరోపించారు. ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా నాయకులు కడారి వెంకటేశ్వర్లు, ఆర్ లక్ష్మి నారాయణ. సలిగంటి శ్రీనివాస్,వట్టికొండ మల్లికార్జుజన రావు. యూసుఫ్, గోనే మణి, విజయ లక్ష్మి, వి మల్లికార్జన్, తదితరులు పాల్గొన్నారు.